క్లుప్తంగా

రైతు భరోసాకు దరఖాస్తుల స్వీకరణ

దొరవారిసత్రం: మండలంలో రైతు భరోసా అందని రైతులు ఆయా ప్రాంతాల్లోని రైతు భరోసా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని వ్యవసాయాధికారి తులసీరామ్ తెలిపారు. పొలం ఉండి రైతు భరోసా రాని రైతులు, నామినీ(తండ్రి, భర్త ల్యాండ్ హోల్డర్) కింద చనిపోయిన రైతు ఇంటి తరుపు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకునే రైతులు ఆధార్ కార్డు, పొలం పాసు పుస్తకం, వన్‌బీ జెరాక్స్‌లు తీసుకురావాలన్నారు.

నేడు ఇఫ్తార్ విందు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని రాజగోపాలపురం వీధిలోని ముస్లిం డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ సంస్థ కార్యాలయంలో బుధవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వనున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ షాజహాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోండి

గూడూరు: పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్–23 కోసం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో జరుగుతున్న ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపల్ రవికృష్ణ కోరారు. ఇతర వివరాలకు 9849807725, 9912342070, 9912322600, 9989085540 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

పనుల పరిశీలన

కలువాయి: రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కలెక్షన్ సెంటర్, కోల్డ్ రూమ్ పనులను జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి మంగళవారం పరిశీలించారు. చివరి దశలో ఉన్న పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. త్వరలో రైతులకు అందుబాటులోకి రానున్న కలెక్షన్ సెంటర్ ద్వారా ఉద్యాన పంటల రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి ఆనందన్, ఏపీఎం సారా శ్రవంతి పాల్గొన్నారు.

సర్వే రాళ్ల ఏర్పాటు

సైదాపురం: జగనన్న శాశ్వత భూ హక్కు భూరక్ష పథకంలో భాగంగా మండలంలోని సముద్రాలవారికండ్రిగలో మంగళవారం సర్వే రాళ్లను ఏర్పాటు చేశారు. రీసర్వే డీటీ ప్రసాద్‌తో కలిసి సర్వేయర్ హజరత్తయ్య రాళ్లను ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో వీఆర్వో అనూషా తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు ప్రారంభం

సైదాపురం: మండల కేంద్రంలో మంగళవారం పూలే టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఆ ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ పూలే దంపతుల ఆలోచనా విధానం, వారు విద్యారంగానికి చేసిన కృషి ఎప్పటికీ మరవలేనిదన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అన్నం శ్రీనివాసులు, కోశాధికారి తుమ్మా రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రత్నం, నాయకులు ప్రసాద్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

23న గురుకుల ప్రవేశ పరీక్షలు

రాపూరు: మండలంలోని కండలేరులో ఉన్న అంబేడ్కర్ గురుకులంలో ఐదో తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశానికి ఈ నెల 23వ తేదీ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ భారతి ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతి విద్యార్థులకు ఉదయం 10 నుంచి 12 గంటల వరకు, ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. ఐదో తరగతి ప్రవేశ పరీక్షలకు 337 మంది, ఇంటర్ మొదటి సంవత్సరానికి 250 మంది ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పరీక్షకు వచ్చే విద్యార్థులు హాల్‌టికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.

అక్రమ మైనింగ్‌పై తనిఖీలు

సైదాపురం: మండంలో అక్రమ మైనింగ్‌పై విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీలు చేశారు. దోపిడీ ఖనిజం అనే శీర్షిక ప్రచురితమైన కథనంపై జిల్లా మైనింగ్ విజిలెన్స్ అధికారులు స్పందించారు. తురిమెర్ల సమీపంలోని పురాతనమైన ఈన్నరాల తిప్పలో ఉన్న 359–1,461,446 సర్వే నంబర్ జరిగిన తవ్వకాలపై మంగళవారం వీఆర్వో హరీష్‌తో కలిసి మైనింగ్ విజిలెన్స్ ఏజీ హరకుమార్ పరిశీలించారు. ఈ విషయమై జిల్లా మైనింగ్ అధికారులకు సమగ్ర నివేదిక పంపుతున్నట్లు తెలిపారు.

సూచిక బోర్డుల ఏర్పాటు



రాపూరు: పెనుశిల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మే ఒకటి నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో జాతీయరహదారిలోని ప్రమాదకరమైన మలుపుల వద్ద సూచికబోర్డులు, రోడ్డు మార్జిన్ మార్కింగ్, రేడియం స్టికర్లు, మలుపుల వద్ద డ్రమ్ములు తదితర ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్‌హెచ్ పీఆర్వో కోటిరెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు, వేలాది వాహనాలు రానున్న నేపథ్యంలో రహదారి పనులు చేస్తున్నట్లు తెలిపారు.

వేరుశనగ.. అ'ధర'హో

పుడమి పుత్రుడు ఆరుగాలం శ్రమించాడు.. వేరుశనగ సాగు చేశాడు.. సిలికా భూములు కావడంతో అధిక దిగుబడి వచ్చింది.. ఆ పంట ఉత్పత్తికి ధర అధరహో అన్న రీతిలో పలికింది. ఫలితంగా కర్షకుడి కష్టం దక్కింది.. సంతోషంగా ఉన్నాడు.

- పుట్టి రూ.35 వేల నుంచి రూ.37 వేలు
- ఎకరాకు నాలుగు పుట్ల వరకు దిగుబడి



బల్లవోలులో వేరుశనగ కాయలు రాసి పోస్తున్న రైతు

చిల్లకూరు: తీరంలో సిలికా భూములు ఎక్కువగా ఉన్నాయి. గతంలో రైతులు ఒకరిద్దరు తప్ప ఆ భూముల్లో సాగు చేపట్టే వారు కాదు. ఇటీవల ఎక్కడ ఖాళీగా భూమి కనిపించినా వెంటనే అక్కడ వేరుశనగ సాగు చేస్తున్నారు. దీంతో మండలంలో వేళ్లపాళెం, అద్దెపల్లె, బల్లవోలు, తూర్పుకనుపూరు, కొమరావారిపాళెం, మన్నెగుంట, మోమిడి, వరగలి, ఏరూరు, తమ్మినపట్నం, లింగవరం, ఏరూరు కొత్తపాళెం, చింతవరం గ్రామాల్లో సుమారు 700 ఎకరాల వరకు వేరుశనగ సాగు చేస్తున్నారు. వేరుశనగ ఎకరాకు సుమారు నాలుగు పుట్ల వరకు దిగుబడి వచ్చింది. పుట్టి రూ.35 వేల నుంచి రూ.37 వేలు వరకు పలుకుతోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది సాగు చేసిన ప్రతి రైతు కనీసం రూ.లక్ష వరకు ఆదాయం పొందారు. వేరుశనగ సాగు చేసిన ప్రతి రైతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

వండ్రు మట్టి కలిపి సాగు

సిలికా భూముల్లో కొంత ఒండ్రు మట్టిని తోలి వేరుశనగ సాగు చేస్తున్నారు. తీర ప్రాంతంలోని 14 గ్రామాల్లోని సన్న, చిన్న కారు రైతులతో పాటు మోతుబరి రైతులు వేరుశనగ పంటపైనే దృష్టి సారిస్తున్నారు. ఏడాదిలో మూడు పర్యాయాలు సాగు చేసే వారు కూడా ఉన్నారు. ఇసుక భూముల్లోకి నీటి తడుల విషయంలో ప్రతి ఒక్కరూ స్ప్రింక్లర్లు, డ్రిప్‌ల పైనే ఆధారపడుతున్నారు. ఇందుకు అవసరమైన విద్యుత్‌ను కూడా ప్రభుత్వం రైతులకు నిరంతరాయంగా 9 గంటల పాటు ఇవ్వడంతో ఇబ్బందులు తప్పుతున్నాయి. స్ప్రింక్లర్లు, డ్రిప్‌లు రాయితీపై అందిస్తుండడంతో రైతులకు కొంత ఊరట లభిస్తోంది. ఈ ఏడాది వేరుశనగ సాగు చేసిన రైతులు అప్పులు పోను బాగా ఆదాయం వచ్చిందని, ఏటా ఇలానే వస్తే ఇతర పంటల సాగు చేయనవసరం లేదని అంటున్నారు.

ఇబ్బందులు లేవు



గతంలో ఎప్పుడు విద్యుత్ వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియదు. కానీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన విద్యుత్ సంస్కరణలతో నిరంతరాయంగా 9 గంటలు విద్యుత్ సౌకర్యం ఉండడంతో ఇబ్బందులు తప్పుతున్నాయి. దీంతో పొలాన్ని కనిపెట్టుకుని ఉండాల్సిన అవసరం లేకుండా పోతుంది. ఈ ఏడాది 5 ఎకరాల వేరుశనగ సాగు చేశా, ఆదాయం కూడా బాగా వచ్చింది. – ఎంబేటి మస్తానయ్య, రైతు, బల్లవోలు

పుట్టి రూ.37 వేల వరకు పలికింది



ఈ ఏడాది వేళ్లపాళెంలో 5 ఎకరాలు వేరుశనగ సాగు చేశాను. దిగుబడి బాగా వచ్చింది. ఎకరాకు నాలుగు పుట్ల వరకు దిగుబడి వచ్చింది. ఒక పుట్టికి 460 కిలోలు తూకం వస్తుంది. దీంతో ఎకరాకు రూ.లక్ష వరకు ఆదాయం వచ్చింది. ఇలాగే సాగులో ఆదాయం వస్తుంటే రైతులు భూములు వదులుకోరు.

– చెంచుకిరణ్‌రెడ్డి, రైతు, బల్లవోలు

జిప్సం వాడకం పెరగాలి



వేరుశనగ సాగులో విత్తన శుద్ధి ప్రధానం. ట్రై కోడెర్మావిరిడితోపాటుగా ఎకరాకు 500 కేజీలు జిప్సం వాడాలి. పూతదశలో వాడితే కాయల సైజు పెరగడంతో పాటుగా నూనే శాతం పెరగడంతో ధర కూడా బాగా పెరుగుతుంది. రైతులు పంట విడిచి పంట సాగు చేస్తే ఇంకా మంచి దిగుబడి వస్తుంది.

– గూడూరు భవానీ, వ్యవసాయాధికారి, చిల్లకూరు, మండలం

ఎలాంటి ఇబ్బందీ లేకుండా చర్యలు



ఎమ్మెల్యేకి తమ సమస్యను వివరిస్తున్న ముస్లింలు

గూడూరు: నమాజుకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు హామీ ఇచ్చారు. మసీదులో నమాజ్ చేసుకునే సమయంలో కొందరు ఇబ్బందులకు గురిచేస్తూ, తమను ఇబ్బంది పెడుతున్నారని ముస్లింలు మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన్ని కలిసి విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రార్థనలకు విఘాతం కలిగించడం క్షమించరాని నేరమని, ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని వారికి భరోసా ఇచ్చారు. వారు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో అజీజ్‌ఖాన్, ఎస్‌డీ అక్బర్, జమీల్, యూసఫ్, ఖాదర్‌బాయ్, మహబూబ్‌బాషా, మహ్మద్‌రఫీ, రషీద్, అబ్దుల్ ఖాదర్ తదితరులు ఉన్నారు.

కల్వర్టు నిర్మాణం అభినందనీయం

గూడూరురూరల్: రైతులు పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా కల్వర్టును నిర్మించడం అభినందనీయమని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. ఇటీవల తిప్పవరప్పాడు గ్రామంలోని రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు రోడ్డు, కల్వర్టు నిర్మించాలని కోరారు. ఐసీఐసీ ఫౌండేషన్‌తో ఎమ్మెల్యే చర్చించి, కల్వర్టు, రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. ఆ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, వేణురెడ్డి జనార్దనరెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధి మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలు అరికట్టాలి

రాపూరు: అగ్ని ప్రమాదాలను అరికట్టాలని అగ్నిమాపక అధికారి కుప్పయ్య పేర్కొన్నారు. గుడ్‌షెప్పర్డ్ స్కూల్‌లో మంగళవారం అగ్నిప్రమాదాల వారోత్సావాల్లో భాగంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రిన్సిపల్ రాజరత్నం పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

కోట: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కోట ఫైర్‌స్టేషన్ సిబ్బంది మండలంలోని చిట్టేడులో ఉన్న జీవీఆర్ పరిశ్రమలో కార్మికులకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఎస్‌ఎఫ్‌ఓ చలమయ్య పాల్గొన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

నాయుడుపేటటౌన్: పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మేనకూరు సెజ్ పరిధిలోని పలు పరిశ్రమల్లో అగ్నిమాపక శాఖ అధికారి శ్యామ్‌బాబు సారథ్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. అరబిందో ఫార్మా హెడ్ జెట్టి, మేనేజర్ పరమేశ్వరన్, లీడింగ్ ఫైర్‌మెన్ డీవీ రమణయ్య పాల్గొన్నారు.



నాయుడుపేట టౌన్: అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

పథకాలను చూసి.. ఆశీర్వదించండి



గూడూరు: పథకాల గురించి వివరిస్తున్న మురళి



ఓజిలి: గ్రద్దగుంటలో.. వెంకట ప్రసాద్



వెంకటగిరి: 21వవార్డులో.. పాల్గొన్న ఢిల్లీబాబు

గూడూరు: వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్న తీరును చూసి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని సచివాలయ కన్వీనర్ అన్నం మురళి అన్నారు. పట్టణంలోని రాజావీధి, కుమ్మరవీధి, ఆస్పత్రి రోడ్డులోని పలు ప్రాంతాల్లో మంగళవారం జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు నిరూప్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సుధాకర్, రామకృష్ణ పాల్గొన్నారు.

జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలి

ఓజిలి: రాష్ట్రంలో పేదల అభ్యున్నతి సాగాలంటే జగనన్ను మళ్లీ రెండోసారి సీఎంగా గెలిపించుకుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు మొక్కపాటి వెంకట ప్రసాద్ అన్నారు. మండలంలోని గ్రద్దగుంట పంచాయతీలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. అలాగే బత్తలాపురంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు కాకాణి రవి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొక్కపాటి కృష్ణయ్య, చలపతి, నాగరాజు, కట్టిన పాండయ్య పాల్గొన్నారు.

కొక్కుపాడులో..

కోట: మండలంలోని కొక్కుపాడులో మంగళవారం వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. నాయకులు యరపపల్లి మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సంక్షేమానికి చిరునామా జగన్

తడ: సంక్షేమానికే చిరునామా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని జేసీఎస్ మండల కన్వీనర్ ఆర్కే సుందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కారూరులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. ఉప సర్పంచ్ ఎస్ దేశింగ్, నాయకులు ఏ మునుస్వామిరెడ్డి, రామలింగం, ఏజే మురుగన్‌రెడ్డి, విజయ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల అండదండలే జగనన్నకు శ్రీరామరక్ష


నాయుడుపేటటౌన్: సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల అండదండలే శ్రీరామరక్ష అని అర్బన్ సచివాలయాల కన్వీనర్ చదలవాడ కుమార్ అన్నారు. పట్టణంలోని 11 వార్డులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ పాపారెడ్డి చంద్రారెడ్డి, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, రూరల్ కన్వీనర్ ఓట్టుకు కిషోర్ యాదవ్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్

వెంకటగిరి: పట్టణంలోని అన్నివార్డుల్లో మంగళవారం ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని 21వ వార్డు కట్టెలవీధిలో జరిగిన కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు పాల్గొన్నారు. 20 వార్డులో సచివాలయ కన్వీనర్ కె సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు.



నాయుడుపేటలో..



తడ: కారూరులో..

దరఖాస్తు చేసుకోండి

కలువాయి: ఉపాధి హామీ పథకం ద్వారా 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఉద్యాన పంటల సాగుకు సన్న,చిన్నకారు రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏపీఓ డి.సుబ్బారావు కోరారు. నిమ్మ, మామిడి, సపోటా తదితర పంటలు సాగు చేసే రైతులు క్షేత్ర సహాయకుల ద్వారా లేదా పంచాయతీ కార్యదర్శుల ద్వారా సంబంధిత డాక్యుమెంట్లు అందజేసి మంజూరు పొందవచ్చన్నారు. పట్టదార్ పాస్‌బుక్, 1బి, అడంగల్, సన్న చిన్నకారు రైతు సర్టిఫికెట్, ఆధార్, జాబ్‌కార్డు, రేషన్‌కార్డు, రైతు బ్యాంకు పాస్‌బుక్, పాన్‌కార్డు జెరాక్స్ ప్రతులను అందజేయాలన్నారు. ఈ నెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

బాలికపై లైంగిక దాడి

కోట: మండలంలోని గోవిందపల్లిలో మంగళవారం 11 ఏళ్ల బాలికపై ఓ వ్యక్తి లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఎస్‌ఐ పుల్లారావు కథనం మేరకు.. బాలిక ఇంటి సమీపంలో ఉన్న గుంట వద్దకు చేపలు పట్టేందుకు వెళ్లగా అదే గ్రామానికి శ్రీనివాసులు (35) అనే వ్యక్తి బాలికను బలవంతంగా తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడినట్టు తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదుతో బాలికను వైద్య పరీక్షల నిమిత్తం కోట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. నిందితుడు పరారీలో ఉండగా అతని కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఎంపీపీ పరామర్శ

పెళ్లకూరు: పునబాక గ్రామానికి చెందిన కొమ్మతొట్టి భవానీశంకర్ కుటుంబ సభ్యులను మంగళవారం స్థానిక ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి పరామర్శించారు. భవానీశంకర్ గ్రామంలోని దళిత కాలనీలో విద్యుత్ స్తంభం ఎక్కి వైర్లు మరమ్మతు చేస్తుండగా విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కుమారస్వామి, వైఎస్సార్ సీపీ నాయకులు వెంకటేశ్వర్లు, కృష్ణయ్య పునబాక గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

సైదాపురం: మండలంలోని వైకుంఠపురంలో ఉన్న శ్రీమహావిష్ణువు ఆలయంలో జరుగుతున్న స్వామి వారి బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఉదయం స్వామివారికి విశేషాలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ మాడ వీధుల్లో వసంతోత్సవం వైభవంగా నిర్వహించారు.

అధిక రుణాల పంపిణీనే లక్ష్యం



బాధ్యతలు స్వీకరిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి

రాపూరు: పీఏసీఎస్ పరిధిలో రైతులకు అధిక రుణాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఆ సంఘం చైర్మన్ పాపకన్ను వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. పీఏసీఎస్ కార్యాలయంలో మంగళవారం చైర్మన్‌గా పాపకన్ను వేణుగోపాల్‌రెడ్డి, సభ్యులుగా మతకాల పెంచలయ్య, కేతా చిన్న వెంకురెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో సీఈఓ పెంచల నరసింహులు, వైఎస్సార్ సీపీ నాయకులు పిచ్చిరెడ్డి, వెంకటసుబ్బయ్య, విజయ్, మురళీమోహన్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రార్థనలు



పూలా రవికుమార్‌ను సన్మానిస్తున్న రవి

గూడూరురూరల్: పట్టణంలోని చర్చివీధిలో ఉన్న సార్వత్రిక క్రైస్తవ ప్రార్థనా మంది నిర్వాహకులు పూలా రవికుమార్ ఆధ్వర్యంలో మంగళవారం వార్షిక ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయన మాట్లాడుతూ క్రీస్తు ప్రభువు మానవాళి కోసం తండ్రి చేంత చేరి పాపాలను క్షమించేలా ఒప్పించేందుకు శిలువ మరణం పొంది తిరిగి మూడో రోజు సజీవునిగా తిరిగి వచ్చారన్నారు. అనంతరం గూడూరు డివిజన్ పాసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూలా రవికుమార్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కేపీ లూథర్‌బాబు, మండే రవికుమార్, వి అబ్రహం, శరత్‌బాబు, ఏజీ సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో అన్ని వర్గాలు అభివృద్ధి



బుక్‌లెట్ అందిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

డక్కిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాల పథకాలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అభ్యున్నతి జరిగిందని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని డి ఉప్పరపల్లె, మాటమడుగు గ్రామాల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి పలకరిస్తూ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా? అని ఆరా తీస్తూ ప్రజలు చెప్పే సమస్యలను వింటూ వాటి పరిష్కారానికి చొరవ చూపారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శక పాలన సాగిస్తూ, సంక్షేమ పథకాలు గడప గడపకు అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, చింతల శ్రీనివాసులురెడ్డి, గోను రాజశేఖర్, గద్దం చంద్రోశేఖర్‌రెడ్డి, బొల్లినేని విజయమ్మ, దశరథరామిరెడ్డి, పిల్లి రామసుబ్బారెడ్డి, మాదమాల నారాయణరెడ్డి, కె వెంకటేశ్వర్లు, పి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ అప్పాజీ

కలువాయి: మండలంలో రెండో విడత నాడు–నేడు పనులను వేగవంతం చేసి, త్వరిత గతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ అప్పాజీ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రెండో విడత నాడు–నేడు పనులు జరుగుతున్న పాఠశాలల హెచ్‌ఎంలు, క్లస్టర్ రిసోర్సు పర్సన్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, విద్యా సంక్షేమ సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జూన్ 1వ తేదీ నాటికి పనులు పూర్తి చేయాలన్నారు. మార్కెటింగ్ ఏడీ అనిత మాట్లాడుతూ నాడు–నేడు పనుల్లో ఎప్పటికప్పుడు పురోగతి సాధించాలన్నారు. డీఎల్‌డీఓ రమణయ్య, ఎంఈఓ బాలకృష్ణారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పురుషోత్తం, హౌసింగ్ ఏఈ మాధవరావు, ఏపీ ఎం సారా శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: మండల కేంద్రంలో జరుగుతున్న నాడు–నేడు పనులను వేగవంతం చేయాలని ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ఆదేశించారు. అనంతరం పాఠశాలల్లోని మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.విద్యార్థుల మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు.

ఆర్బీకేల్లో రాయితీపై దాణా



పాడి రైతులతో మాట్లాడుతున్న పశువైద్యాధికారి

చిట్టమూరు: వేసవిలో ప్రభుత్వం ఆర్‌బీకేల ద్వారా రాయితీపై పశువుల దాణా పంపిణీ చేస్తుందని పశువైద్యాధికారి సురేంద్ర తెలిపారు. మండలంలోని ఆరూరులో మంగళవారం ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించారు. చిట్టమూరు పశువైద్యాధికారి సురేంద్ర పశువులకు పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ప్రస్తుతం పశువులను బయట మేతకు తీసుకు వెళ్లకూడదన్నారు. రాయితీ దాణా కావలసిన రైతులు తమ పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు.

ఆధార్ నమోదుకు విశేష స్పందన



ఆధార్ నమోదు కేంద్రంలో వేచి ఉన్న జనం

చిల్లకూరు: వల్లిపేడు సచివాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రం విశేష స్పందన లభించింది. దీంతో ఆ కేంద్రం జనంతో కిక్కిరిసింది. ఈ కేంద్రానికి వల్లిపేడు, పల్లమాల గ్రామాలకు చెందిన సుమారు 100 మంది వచ్చి ఆధార్ నమోదుకు దరఖాస్తు చేసుకున్నారు. ఐదేళ్ల లోపు వారికి ఆధార్ తప్పనిసరి చేయడంతో వారు కూడా అధికంగా హాజరైనట్లు పంచాయతీ కార్యదర్శి రాజా తెలిపారు. అయితే సర్వర్ సమస్యతో ఆధార్ అప్‌డేట్ చేసేందుకు ఆలస్యం అవుతుందని వచ్చిన వారందరికీ ఆధార్ నమోదు చేస్తామని తెలిపారు.

గురవారెడ్డి మృతి తీరనిలోటు



గురవారెడ్డి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

బాలాయపల్లి(వెంకటగిరి): వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పుల్లూరు గురవారెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని వైఎస్సార్‌సీపీ తిరుపతిజిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెరిమిడి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గురవారెడ్డి కుటుంబసభ్యులను మంగళవారం నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. నేదురుమల్లి మాట్లాడుతూ గురవారెడ్డి కుటుంబానికి వైఎస్సార్ సీపీ అండగా ఉంటుందన్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ తిరుపతిజిల్లా ప్రచారకార్యదర్శి నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు వెందోటి కార్తీక్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, రమేష్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

నిరుపయోగంగా తాగునీటి బావి



ఆనేపూడి గ్రామంలోని తాగు నీటి బావి దుస్థితి

దొరవారిసత్రం : మండలంలోని ఆనేపూడి గ్రామం నడిబొడ్డున తాగునీటి బావి నిరుపయోగంగా మారింది. పంచాయతీ సిబ్బంది బావి నిర్వహణను గాలికి వదిలేయడంతో అది అలంకారప్రాయంగా మారింది. ప్రస్తుతం బావిలో చెత్తాచెదారం, బాటిళ్లతో నిండిపోయి నీరు కలుషితమైపోయింది. ప్రస్తుతం గ్రామంలో తాగు నీటి సమస్య నెలకొంది. గ్రామస్తులు ఊరి పొలిమేరకు వెళ్లి నీటికి తెచ్చుకుంటున్నట్లు గ్రామస్తులు వాపోయారు. ఇప్పటికైన పంచాయతీ పాలకులు స్పందించి నిరుపయోగంగా మారిన మంచి నీటి బావిని వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.